మహ్మదాబాద్‌లో పాఠశాలకు పుస్తకాలను అందజేస్తున్న మండల విద్యాధికారులు

పాఠశాలలకు దుస్తులు పంపిణీ

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 11 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కౌకుంట్ల జెడ్పీహెచ్ఎస్ క్లస్టర్ పరిధిలోని అన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎల్లన్న మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమం లో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో శ్రీనివాస్‌రావు, ప్రధానోపాధ్యాయులు సుమన్, పద్మజతోపాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్‌లో..

మహ్మదాబాద్, జూన్ 11 : మండలానికి 15,120 పాఠ్యపుస్తకాలు, 15,930 నోట్ పుస్తకాల్ వచ్చినట్లు మండల విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. మంగళవారం విద్యావనరుల కేంద్రం నుంచి వాటిని మండలంలోని పలు గ్రామాల ప్రభుత్వ పాఠశాలలకు చేరవేస్తున్నారు.

ఊట్కూర్‌లో..

ఊట్కూర్, జూన్ 11 : కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం గోపాల్ మంగళవారం యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్వేత, ఎస్ఎంసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బస్సుల ఫిట్‌నెస్ పరీక్షకు గడువివ్వాలి

పాలమూరు, జూన్ 11 : జిల్లా వ్యాప్తంగా 40శాతం వరకు బస్సుల ఫిట్‌నెస్ కోసం 15రోజులు గడువు ఇవ్వాలని జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందించి ఫిట్‌నెస్ కోసం గడువు ఇవ్వాల్సిందిగా లేబర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్‌జీ, పట్టణ అధ్యక్షురాలు మాధవి, సంయుక్త కార్యదర్శి అత్తర్‌బేగం, నయూమ్, భానుప్రతాప్, హరినాథ్‌గౌడ్, సురేందర్ మోనచంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు

ఏఈవోలపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలి

భూత్పూర్, జూన్ 11 : మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూర్‌లో సస్పెండ్ చేసిన ఏఈవోలపై సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని దేవరకద్ర డివిజన్‌లో ని ఏఈవోలు ఏడీఏ య శ్వంత్ రావుకు స్థానిక రైతువేదికలో మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ జీలుగ విత్తనాలు పక్క రాష్ట్రంలో అమ్ముతున్నారని నెపంతో ముగ్గురు ఏఈవోలను సస్పెండ్ చేయడం సరికాదన్నారు. జీలుగ విత్తనాల అమ్మకా ల్లో ఏఈవోలకు ఎలాంటి సంబంధం ఉం డదని, ఏవో లాగిన్‌తోనే జీలుగ విత్తనాలు అమ్మడానికి వీలవుతుందని ఆయన తెలిపారు. పైస్థాయి అధికారులను వదిలి చిరుద్యోగులపై ప్రభుత్వం వేటు వేయడం సరికాదని, వెంటనే వారి సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు హన్మంతు, ప్రవీణ్, రాకేశ్, శ్రీనివాస్ ఉన్నారు.

ఏడీఏకు వినతిపత్రం ఇస్తున్న ఏఈవోలు

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Chinthala Pedda Venkataiah S/o Chinthalaiah, age 52 years, Occ: Business, R/o H.No.2-113/1, Mandipally Village, Dhanwada Mandal, Narayanpet Dist. **Applicant / Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Unnumbered residential house, constructed in open plot admeasuring 144.44 Sq.Yrds., in ward No.6, situated at Mandipally Village Shivara of Dhanwada Mandal, Narayanpet Dist., which is bounded as under: **East:** House of C. Chinna Venkataiah, **West:** Open place of Maale Balaiah, **North:** Open place of Bandi Ramaiah, **South:** Open place of Badugu Narsimulu.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు P. Dheeraj S/o Late Vijay Kumar, age 28 years, Occ: Pvt. Employee, R/o H.No.3-7-25/1, Baharpet, Narayanpet town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Completely dilapidated and converted into open plot bearing H.No. 3-7-25/3, assessment No. 1038009305, Block No.7, ward No.3, admeasuring 59.01 Sq.Yrds., situated at Narayanpet Municipality, Narayanpet Mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** CC Road, **West:** Common wall and house of Buggappa, **North:** Seri & house of Abdul Rawoof Taj, **South:** Common wall & house of Srikanth.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Smt. Vadla Sridevi W/o Vadla Balraj, age 34 years, Occ: Business, R/o H.No.2-87, Sangambanda Vil., Makthal Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్థి పై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
Residential open plot No.45/A, admeasuring 100 Sq.Yrds., out of Sy.No.122/A2, situated at Shiridi Sai Nagar Colony, Makthal Village Shivara, Makthal Mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** 25 ft wide road, **West:** Plot No.46, **North:** Plot No.44, **South:** Plot No.45.
MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

వంతెన నిర్మాణానికి భూసామర్థ్య పరీక్షలు

బాలానగర్, జూన్ 11 : 44వ జాతీయ రహదారి నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారింది. దీంతో బాలానగర్‌లో పైవంతెన నిర్మాణానికి అధికారులు మంగళవారం భూసామర్థ్య పరీక్షలను నిర్వహించారు. జాతీయ రహదారి విస్తరణ పనులు నిర్వహించిన అనంతరం సుమారు 15 ఏండ్లు గా బాలానగర్‌లో పైవంతెన నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్న విష యం తెలిసిందే. ఇటీవల బాలానగర్ చౌరస్తాలో రోడ్డు దాటుతున్న వ్యక్తులను డీసీఎం ఢీకొన్న ప్రమాదంలో అయిదుగురు దుర్మరణం పాలైన విషాద సంఘటనతో నేషనల్ హైవే ఆఫ్ అథారిటీ అధికారులు స్పందించారు. బాలానగర్ చౌరస్తాలో పైవంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు సమాచారం. పైవంతెన నిర్మాణం పనుల్లో భాగంగానే బాలానగర్‌లో జాతీయ రహదారి పక్కన పలుచోట్ల భూ సామర్థ్యం పరీక్షలను నిర్వహించారు.

దరఖాస్తుల ఆహ్వానం

పాలమూరు, జూన్ 11 : ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో అడ్మిషన్స్ కోసం ఈనెల 14 వరకు పొడిగించినట్లు జిల్లా కన్వీనర్, కళాశాల పిన్సిపాల్ శాంతయ్య తెలిపారు. ఫిట్టర్, మెకానిక్, మోటర్ వెహికిల్, మెషినిస్ట్, టర్నర్, సివిల్‌కు రెండేండ్ల కోర్సులు ఉండగా, డీజిల్ మెకానిక్, వెల్డర్, వుడ్‌వర్క్ టెక్నీషియన్, షివింగ్ టెక్నాలజీ(టైలర్), కోపాపై కోర్సుల్లో ఒక సంవత్సరానికి అడ్మిషన్లు ఉన్నాయన్నారు. ఇతర వివరాలకు ITI.TELANGANA.GOV.IN ఆన్‌లైన్‌లోదరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

14న జాబ్‌మేళా

పాలమూరు, జూన్ 11 : జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ ఐటీఐ కళాశాలలో ఈనెల 14వ తేదీన హైదరాబాద్, జడ్చర్లలోని ప్రైవేట్ కంపెనీల ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శాంతయ్య తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటా, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, బ్యాంక్ అకౌంట్, ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు జతల జిరాక్స్ సెట్లతో హాజరుకావాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యం

- ప్రజల దరికి చేర్చే బాధ్యత అధికారులదే..
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- అధికారులతో సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం
- హాజరైన కలెక్టర్ రవినాయక్

కలెక్టర్ రవినాయక్‌తో కలిసి అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మమబూబ్‌నగర్ అర్బన్, జూన్ 11 : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్ రవినాయక్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్‌తో కలిసి జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఫిబ్రవరి 27 నుంచి కోడ్ ఉండడం వల్ల అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, కోడ్ ఎత్తివేసినందునా పనుల్లో పురోగతి పెంచాలన్నారు. శంషాబాద్ నుంచి కర్నూల్ వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆక్రమించుకున్న భూములను రికవరీ చేయాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులకు గిఫ్ట్ డిజిటల్ కంటెంట్ బుక్స్ ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించారని అభినందించారు. పాఠశాల ప్రారంభంలోనే విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య, నోట్ పుస్తకాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 296 డబుల్ బెడ్రూం ఇండ్లు పూర్తయినప్పటికీ లబ్ధిదారులకు ఇంకా ఎందుకు కేటాయించలేదని హౌజింగ్ ఏఈని ప్రశ్నించారు. రాంరెడ్డిగూడెంలోని కంపెనీలకు మిషన్ భగీరథ నీళ్లే వెళ్తున్నాయనే ఆరోపణలు వస్తున్నాయని, వెంటనే తనిఖీలు చేసి తగిన చర్యలు చేపట్టాలన్నారు. టీడీ గుట్ట రైల్వేగేట్‌తో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్అండ్‌బీ అధికారులతో చర్చించి బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. గుడిమల్కాపూర్ నుంచి ఫతేపూర్ వరకు రోడ్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన పాఠశాలల్లోని మౌలిక వసతులు, యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, తాగునీటి సరఫరా, మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులు, ఆర్అండ్‌బీ, ఎసీ, ఎస్టీ, బీసీ సంక్షేమ పథకాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

రాజాపూర్ మండలం తిర్మలాపూర్‌లో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మూసాపేట, జూన్ 11 : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నాం.. కావున మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా మూసాపేట మండల కేంద్రంతోపాటు, తుంకినీపూర్, అచ్చాయిపల్లి, వేముల, నందిపేట, కొమిరెడ్డిపల్లి, జానంపేట, నిజాలాపూర్ తదితర గ్రామాల్లో ఉపాధ్యాయులు గ్రామాల్లో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

జడ్చర్ల(రాజాపూర్), జూన్ 11 : సర్కారు బడిలోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని తిర్మలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుధాకర్ అన్నారు. మంగళవారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, జూన్ 11 : మండలంలోని వివిధ గ్రామాల్లో బడిబాట కార్యక్రమం కొనసాగుతున్నది. మంగళవారం ఆయా గ్రామాల్లో బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించారు. మండలంలోని చౌడూర్, కాకర్జాల పాఠశాలల్లో ఉపాధ్యాయులు పలువురు విద్యార్థులను బడిలో చేర్పించారు.

అడ్డాకులలో..

మూసాపేట, జూన్ 11 : అడ్డాకుల మండల కేంద్రంతోపాటు, శాఖాపూర్, కందూరు, పొన్నకల్, రాచాల, చిన్నమునగల్‌చేడ్ తదితర గ్రామాల్లో మంగళవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా అధ్యాపకులు పిల్లల తల్లిదండ్రులను కలుస్తూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు అందజేస్తున్న సంక్షేమం, వసతులను వివరిస్తూ పిల్లలను తమ బడిలో చేర్పించాలని కోరారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, జూన్11 : బడీడు పిల్లను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో నాగయ్య విద్యార్థుల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో వివిధ గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించగా ఎంఈవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం పాఠశాలల్లో అనేక వసతులు మెరుగుపర్చి వారికి మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నదని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న ఏడీఏ

జడ్చర్ల(రాజాపూర్), జూన్ 11 : రైతులకు విత్తనాలను ప్రభు త్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏడీఏ ఆంజనేయులు హెచ్చరించారు. మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆయన తనిఖీలు చేపట్టారు. స్టాక్ రిజిస్టర్, విత్తనాలు, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగా విక్రయించాలని, ధరలను రోజువారీగా ప్రదర్శనలో ఉంచాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏవో నరేందర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 11 : జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా చిన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ సూచించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన మాట్లాడారు. ఈనెల 20న జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 2,45,789 మంది పిల్లలకు మాత్రలు వేయాల్సి ఉంటుందన్నారు.

బస్సుల సంఖ్య పెంచాలి

డీఎంకు వినతిపత్రం ఇస్తున్న మహిళా నేతలు

నారాయణపేట, జూన్ 11 : ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్య డిమాండ్ చేశారు. మంగళవారం పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ లక్ష్మీసుధకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల అధిక మంది మహిళలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. సమయానుసారంగా బస్సులు నడవడం వల్ల కెపాసిటీకి మించి ప్రజలు బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారని, దీంతో సీట్లు దొరకక మహిళలు గొడవలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, నాయకురాలు సునీత, మంజుల, సరళ, చంద్రకళ, సావిత్రమ్మ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, సహాయ కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

14న జెడ్పీ సమావేశం

పాలమూరు, జూన్ 11 : జెడ్పీ సమావేశ మందిరంలో ఈనెల 14న ఉదయం 10:30గంటలకు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

నారాయణపేట, జూన్ 11 :మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలోని డీఈవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారని, గత విద్యా సంవత్సరంలో చేసిన వంటల బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బిల్లులతోపాటు రూ.3వేల గౌరవ వేతనం అందించాలని కోరారు. అనంతరం డీఈవో అబ్దుల్‌ఘని, కలెక్టర్ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్మికులు లక్ష్మి, రేఖ, అనంతమ్మ, మాణిక్యమ్మ, సత్యమ్మ, దేవమ్మ, జయమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్టిఫికెట్ వెరిఫికేషన్

పాలమూరు, జూన్ 11 : మూడేండ్లు సర్వీసు పూర్తి చేసుకున్న ఎస్జీటీలు, బీఈడీలో స్పెషల్ ఎడ్యుకేషన్ మెథడాలజీ కలిగిన ఉపాధ్యాయులు విద్యార్హత పత్రాలు, ఒక సెట్ జిరాక్స్‌తో జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో బుధవారం సంప్రదించాలని జిల్లా విద్యా శాఖ అధికారి రవీందర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయుల బదిలీ ప్రక్రియ నేపథ్యంలో జూన్ 1వ తేదీ వరకు కటాఫ్ తేదీగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

బాలానగర్, జూన్ 11 : మండలంలోని 56 పాఠశాలలు బుధవారం పునఃప్రారంభం అవుతున్నట్లు మండల ఇన్‌చార్జి విద్యాధికారి వెంకటయ్య తెలిపారు. 4,200 మంది విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మంగళవారం అందజేసినట్లు తెలిపారు. అలాగే ఏకరూప దుస్తులను త్వరలో విద్యార్థులకు అందజేయనున్నట్లు ఎంఈవో వెల్లడించారు.

రేణుకాఎల్లమ్మకు పూజలు

జడ్చర్ల టౌన్, జూన్11 : మున్సిపాలిటీ పరిధిలోని విద్యానగర్‌కాలనీ రేణుకాఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మంగళవారం ఆలయంలో అమ్మవారికి వస్త్రాలంకరణ, పూల అలంకరణతోపాటు పంచామృతాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉమెన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షురాలు బాలామణి, సంస్కారభారతి సభ్యుడు రాధాకృష్ణ, మధుసూదన్‌గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గోపాల్‌గౌడ్, రాజశేఖర్, కల్యాణి, గోపమ్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గొర్రెల కాపరికి గాయాలు

మహ్మదాబాద్, జూన్ 11 : గొర్రెలను మేపుతుండగా విద్యుత్ తీగలు తగిలి గొర్రెల కాపరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని దేశాయిపల్లిలో చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం.. దేశాయిపల్లికి చెందిన దొంగల బాలరాజు మంగళవారం గొర్రెలను మేపుతుండగా, కిందకు వేలాడుతున్న విద్యుత్ వైర్లకు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గమనించి 108కు సమాచారం అందించగారు. చికిత్స కోసం మహబుబ్‌నగర్‌లోని ఎస్‌వీఎస్ దవాఖానకు తరలించారు.

మరికల్‌లోని జములమ్మ ఆలయం వద్ద భక్తుల కోలాహలం

భక్తిశ్రద్ధలతో జములమ్మ ఉత్సవాలు

మరికల్, జూన్ 11 : మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో వెలిసిన జములమ్మ దేవత ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. అలాగే రాయికోడ్ ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజాలను చేశారు. భక్తులు కోళ్లను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

దేవరకద్ర, జూన్ 11 : మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో బొడ్రాయి వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆలయాల్లో చండీహోమం, లక్ష్మీగణపతిపూజ, గోపూజ, నవగ్రహాల పూజ, మహామంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయికి అభిషేకం చేశారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి సన్మానం

భూత్పూర్, జూన్ 11 : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం ఉదయం 11గంటలకు అన్నసాగర్‌లో సన్మానించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి నియోజకవర్గానికి చెందిన ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ధాన్యం ధరలు తగ్గుముఖం

జడ్చర్ల, జూన్ 11 : బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో ధాన్యం ధరలు తగ్గుముఖం పట్టాయి. సోమవారం ఆర్ఎన్ఆర్ ధాన్యం క్వింటా 2,486 పలుకగా, మంగళవారం క్వింటా రూ.2,389 ధర పలికింది. మార్కెట్‌కు 303క్వింటాళ్ల ఆర్ఎన్ఆర్ రకం ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.2,389, కనిష్ఠంగా రూ.1,955, మధ్యస్తంగా రూ.2,189 ధర పలికింది. 35క్వింటాళ్ల హంసరకం ధాన్యం అమ్మకానికి రాగా, క్వింటాకు గరిష్ఠంగా రూ.1,910ధర పలికింది.

క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు

రాణిపేటలో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మిడ్జిల్, జూన్ 11 : క్షయవ్యాధిని సకాలంలో గుర్తించి, సరైన మందులు ఆరు నెలలపాటు వాడితే వ్యాధి నుంచి కాపాడవచ్చని డాక్టర్ శివకాంత్ అన్నారు. మంగళవారం మండలంలోని రాణిపేటలో క్షయనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రాణిపేట, కొత్తపల్లి, వస్పుల సబ్‌సెంటర్లలో అనుమానితులను గుర్తుంచి టీబీ పరీక్షలు చేయించారు. శిబిరంలో 150మందిలో 29మందికి తెమడ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రజలు గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారం రోజుల పాటు దగ్గు ఉంటే వెంటనే ప్రభుత్వ దవాఖానలో తెమడ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సకాలంలో వ్యాధిని గుర్తించి వైద్యం అందిచేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో టీం కోఆర్డినేటర్ కుమార్, వైద్య సిబ్బంది తిమ్ములు, దేవయ్య, జంగయ్య, సంపత్‌కుమార్, రాజేశ్వరి, అంజలమ్మ, పారిజాత, జ్యోతి, ఆశకార్యకర్తలు రాధిక, యాదమ్మ, సునిత, పుష్పమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), జూన్ 11 : ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల వైద్యాదికారి రాధిక పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో క్షయవ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఎక్స్‌రే శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కౌకుంట్ల, పుట్టపల్లి, రాజోళి, ఇస్రంపల్లి గ్రామాలకు చెందిన 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఎక్స్‌రేలు తీయడంతోపాటు ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో డాకర్లు సందీప్, నవీన్, వైద్య సిబ్బంది రాజన్న, సుశీల, బాలరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

నారాయణపేట టౌన్, జూన్ 11 : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి అన్నారు. మంగళవారం పట్టణంలోని బీసీ కళాశాల వసతిగృహంలో వసతి గృహ సంక్షేమాధికారులు, నాలుగో తరగతి ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహాల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన, రుచికరమైన వంటకాలు తయారు చేయాలన్నారు. నాలుగో తరగతి సిబ్బంది విద్యార్థులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూయించాలన్నారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు మసూద్, రేణుక, మంజుల, ముస్తఫా, శివ, మైజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలి

ధన్వాడ, జూన్ 11 : ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచాలని బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, మహేశ్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ బస్సుల సంఖ్యను తగ్గించడంతో ప్రయాణికుల సంఖ్య పెరిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

జడ్చర్ల టౌన్, జూన్ 11 : జడ్చర్ల పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కందూరి చెన్నయ్య(50) అనే వ్యక్తి మృతిచెందాడు. జడ్చర్ల ఎస్సై చంద్రమోహన్ కథనం ప్రకారం.. జడ్చర్ల మండలం పోలేపల్లికి చెందిన కందూరి చెన్నయ్య హమాలీ. రోజువారీగా జడ్చర్లలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో హమాలీ పని ముగించుకొని మంగళవారం సాయంత్రం బైక్‌పై స్వగ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో జడ్చర్ల శివారులోని జాతీయ రహదారిపై మిడ్‌లాండ్ పాఠశాల వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన కంటైనర్ లారీ బైక్‌ను ఢీకొట్టింది. దీంతో చెన్నయ్య అక్కడిక్కడే మృతిచెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పోలీసులు జడ్చర్ల మార్చురీకి తరలించారు. మృతుడి భార్య శంకరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మరో ప్రమాదంలో ఐదుగురికి తీవ్రగాయాలు..

నాగర్‌కర్నూల్ జిల్లా చందుబట్ల గ్రామానికి చెందిన నాగరాజుగౌడ్ తన భార్య దివ్యరాణి, అత్త నాగమణితో పాటు ఇద్దరు పిల్లలతో కలిసి హైదరాబాద్ నుంచి కొత్తకోటకు కారులో వెళ్తుండగా, చిట్టెబోయిన్‌పల్లి గురుకులం వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న నాగరాజుగౌడ్‌తోపాటు అతడి భార్య, ఇద్దరు పిల్లలు, అత్తకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించారు. మహారాష్ట్ర నుంచి లారీ డ్రైవింగ్ చేస్తున్న డ్రైవర్ నిద్రమత్తులో ముందు వెళ్తున్న కారుతోపాటు మరో కారు, బైక్‌ను సైతం ఢీకొన్నట్లు ఎస్సై తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.